## ప్రాజెక్టు పని - 3

# కృత్రిమ దారాలు మరియు ప్లాస్టిక్ లు

**ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రాజెక్టు పనిగా ఇవ్వదగిన కొన్ని అంశాలు దిగువ తెలియజేయబడినాయి. వీటిలో ఏ ఒక్కటైనా విద్యార్థులు చేయవచ్చును. వారి నివేదిక కనీసం రెండు ఎ4 పేజీలో ఉండేలా వ్రాయమని చెప్పాలి.**

1. మీ తరగతి గదిలో లేదా మీ ఇంటిలో ఉన్న వస్తువుల జాబితాను తయారు చేయండి. వాటిని దిగువ సూచించిన విధంగా సరైన శీర్షిక క్రింద వ్రాయండి.

| వనరు | వస్తువులు |
|---|---|
| మొక్కల నుండి వచ్చే సహజ దారాలు | |
| జంతువుల నుండి వచ్చే సహజ దారాలు | |
| సింథటిక్ దారాలు | |

2. గృహ వినియోగ వస్తువులు తయారు చేసుకోగల సింథటిక్ దారాల వివరాలు, వాటి నుండి తయారు చేయగల వస్తువుల పేర్లను పట్టిక రూపంలో తయారు చేయండి. సంబంధిత ఛాయాచిత్రాలను సేకరించండి.
3. థర్మో ప్లాస్టిక్స్ మరియు థర్మో సెట్టింగ్ ప్లాస్టిక్స్ అనగా నేమి? వాటిని ఏ విధంగా వేరు పరచి గుర్తించాలి? ఆయా వస్తువుల నమూనాలను సేకరించండి.
4. వివిధ లాండ్రీ కోడ్స్ గుర్తులను వాటి పేర్లను సేకరించి పట్టిక తయారు చేయండి. ఈ కోడ్స్ యొక్క ఉపయోగము ఏమిటి? అవసరమైన ఛాయా చిత్రాలను సేకరించండి.
5. రెసిన్ గుర్తింపు చిహ్నాలు తెల్పండి. రెసిన్ గుర్తింపు చిహ్నాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించండి. అటువంటి ప్లాస్టిక్ లకు ఇవ్వండి.
6. జీవ విచ్ఛిన్న మరియు జీవ విచ్ఛిన్నం కాని ప్లాస్టిక్స్ గురించిన సమాచారాన్ని సేకరించండి. జీవ విచ్ఛిన్న ప్లాస్టిక్స్ యొక్క విచ్ఛిన్న కాలాన్ని జాబితా రూపంలో తయారు చేయండి.
7. 4R's—Reduce, Reuse, Recycle, Recover వివరించండి . సమాచారాన్ని మరియు ఛాయా చిత్రాలను సేకరించండి. వాటి ప్రాముఖ్యతను వివరించండి.
8. వివిధ రకాల దారాలు లేదా బట్ట ముక్కలను వాటికి సంబంధించిన సమాచారాన్ని సేకరించండి. (మన్నిక, బలం, నీటిని పీల్చే గుణం, కాలితే వచ్చే వాసన, మండే స్వభావం, ……….)

**NAGA MURTHY- 9441786635**
**Contact at : nagamurthysir@gmail.com**
**Visit at : ignitephysics.weebly.com**